
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 210 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.25.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# గ్రామీణ మంచినీటి సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గ్రామీణ మంచినీటి సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామీణ తాగునీటి సరఫరా, వేసవి సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. నీటి ఎద్దడి లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా ఆమె అధికారులకు దిశానిర్దేశం చేశారు. మిషన్ భగీరథ సోర్స్ పాయింట్లు, రిజర్వాయర్లలో నీటి లభ్యత, పంపింగ్ వ్యవస్థ, గ్రామాలవారీగా సరఫరా పరిస్థితులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో తగినంత నీరు నిల్వ ఉందనీ, వేసవిలో ఇబ్బందులు ఉండవని వివరించారు. ఎస్ఈ పరిధిలో ఇంటింటికి తాగునీరు అందుతున్న పరిస్థితిని స్వయంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఆవాసాల్లో కేవలం 150 ఆవాసాలకు మాత్రమే మిషన్ భగీరథ నీరు అందడం లేదని, ఇటీవల కొత్తగా 397 ఆవాసాలు ఏర్పాటయ్యాయని అధికారులు తెలిపారు. కొండలపై, అటవీ ప్రాంతాల్లో పైప్‌లైన్ వేయడం సవాల్‌గా ఉన్న చోట్ల స్థానిక జల వనరులను వినియోగించి ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలని ఆదేశించారు. వేసవి దష్ట్యా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచించారు. సర్పంచ్‌లతో సమన్వయం చేసుకుని గ్రామాల వారీగా సరఫరా పరిస్థితిని సమీక్షించి, వారి సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. సర్పంచ్‌లు ఫోన్ చేస్తే తక్షణం స్పందించాలనీ, సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల వారీగా తాగునీటి అవసరాలు, సరఫరా పరిస్థితులపై వారితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించాలని సూచించారు. మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు పెంచడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంచాలన్నారు. గ్రామసభల్లో మిషన్ భగీరథ నీటి వినియోగంపై తీర్మానాలు చేయించి అవగాహన కల్పించాలని సూచించారు.




వాస్తవాలను దాచిపెట్టి 100 శాతం నల్లా నీటి సరఫరా జరుగుతోందని నివేదికలు ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. వాస్తవాలను నిజాయితీగా తెలియజేసి సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. గ్రామీణ తాగునీటి సరఫరా కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదనీ, రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ ప్రజల అవసరాలు తీర్చుతోందని చెప్పారు. ఈ రంగానికి తగిన నిధులు విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా తాగునీటి సమస్యలు రాకుండా సమర్థవంతంగా పనిచేసిన సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అభినందించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, మిషన్ భగీరథ ఈఎన్సీ కపాకర్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా రవాణా, రోడ్డు ప్రమాదాలు, ప్రభుత్వం చేపట్టిన చర్యలు

తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడుతోంది, కానీ రోడ్డు ప్రమాదాలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలు, రోడ్ సేఫ్టీ ప్లాన్లతో స్పందిస్తోంది. ప్రజా రవాణా స్థితితెలంగాణలో ఞాఞజ రోజుకు 25 లక్షల మందిని ప్రయాణింపజేస్తోంది, మెట్రో 5 లక్షలు; కానీ మొత్తం జనాభాలో 1/3కి మాత్రమే సేవలు చేరుతున్నాయి.

ఎలక్ట్రిక్ బస్సులపై రోడ్ ట్యాక్స్ మినహాయింపు (2026 చివరి వరకు), AIతో షెడ్యూలింగ్ మెరుగుపరుపు చేస్తున్నారు.

వాహనాలు రోజుకు 3000o రిజిస్టర్ అవుతున్నాయి, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లోపాల వల్ల.రోడ్డు ప్రమాదాలు2025లో తెలంగాణలో 7333 ప్రమాదాలు (తొమ్మిది నెలలు), 2702 మరణాలు; రాచకొండ లో 3488 ప్రమాదాలు, 659 మరణాలు.

రాచకొండ, సైబరాబాద్‌లో ఎక్కువ; ORR™ పై ప్రమాదాలు 52 నుంచి 76కి పెరిగాయి.

సగటున రోజుకు 74 ప్రమాదాలు, 20 మరణాలు; 2019-2024 మధ్య ప్రమాదాలు 20% పెరిగాయి.ప్రభుత్వ పనితీరురోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్: 33 డిస్ట్రిక్ట్ టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో ఓవర్‌లోడ్ వాహనాలపై చర్యలు.

జాతీయ రోడ్ సేఫ్టీ మాసోత్సవం, బ్లాక్ స్పాట్స్ మరమ్మత్తు, సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.

హైస్పీడ్ రైలు కారిడార్లు (హైదరాబాద్‌కు 3), ఞజలో 1743 ఉద్యోగాల భర్తీ.

రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్ 2025 నవంబర్‌లో ప్రవేశపెట్టారు, ప్రధానంగా ప్రమాదాలను అరికట్టడానికి ఓవర్‌లోడ్ వాహనాలపై దృష్టి పెట్టారు.ప్రధాన బృందాలురాష్ట్రవ్యాప్తంగా 33 డిస్ట్రిక్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ టీమ్‌లు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు.

ప్రతి టీమ్‌కు ఉదయం 6 గంటలకు సీనియర్ అధికారుల నుంచి సర్ప్రైజ్ చెక్ ప్రాంతాలు సూచనలు వస్తాయి.

టీమ్‌ల్లో ఞజలు, MVI\T, AMVIలు, రద్దు చెక్‌పోస్ట్ సిబ్బంది ఉంటారు.లక్ష్యాలుఓవర్‌లోడ్ ట్రక్‌లు, బస్సులు, ఇసుక, ఫ్లై ఆష్ వాహనాలపై తనిఖీలు; పెండింగ్ చలాన్, ఎక్స్‌పైర్డ్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు ఉన్నవి సీజ్ చేస్తారు.

ఇంటర్‌స్టేట్ బస్సులు వారానికి రెండుసార్లు చెక్, ప్రయాణికులు/స్కూల్ బస్సులు లేకపోతే సీజ్.

ఆటోలు, ఫామ్ ట్రాక్టర్లను ఇబ్బంది పెట్టకూడదు. అదనపు చర్యలుహైదరాబాద్ JTC, DTCలు 24/7 ఒక టీమ్ రోడ్డు మీద ఉంచాలి; రొటేటింగ్ ఞజ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్ రాష్ట్రవ్యాప్త చెక్‌లు.

సిబ్బందికి 30 మందికి ఒక బ్యాచ్‌గా శిక్షణ, రోడ్ సేఫ్టీ మంత్‌లో అవగాహన కార్యక్రమాలు.

చేవెళ్ల ప్రమాదం నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ రివ్యూ సమావేశంలో ప్రారంభించారు.

కేంద్ర ప్రభుత్వం రోడ్ సేఫ్టీ ప్లాన్‌లకు ఆర్థిక సహాయం, చట్టాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా మద్దతు ఇస్తోంది. మోర్త్ (రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ) 4E మోడల్‌ను (ఎడ్యుకేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంజినీరింగ్, ఎమర్జెన్సీ కేర్) ప్రోత్సహిస్తోంది. ఆర్థిక సహాయంవరల్డ్ బ్యాంక్‌తో భాగస్వామ్యంతో తెలంగాణ సహా 7 రాష్ట్రాలకు ఽ250 మిలియన్ రుణం; పోస్ట్-క్రాష్ కేర్, అంబులెన్స్ నెట్‌వర్క్‌లు.

ఎలా డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లు, ఇన్‌స్పెక్షన్ సెంటర్లకు 2020-25 మధ్య ఫండ్స్; చీఎ ప్రాజెక్టుల్లో రోడ్ సేఫ్టీ ఇన్‌బిల్ట్. చట్టాలు మరియు పథకాలుమోటార్ వెహికల్ అమెండ్‌మెంట్ యాక్ట్ 2019 దండులు పెంచి, మోటార్ వెహికల్ అక్సిడెంట్ ఫండ్ ఏర్పాటు చేసింది.

రహవీర్ స్కీమ్: గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చినవారికి రూ.5,000-10,000 బహుమతి, చట్టపరమైన రక్షణ.అవగాహన మరియు మార్గదర్శకాలుబ్రాసిలియా డిక్లరేషన్, 2030 నెజిరో ఫాతాలిటీ లక్ష్యం; రాష్ట్రాలకు గైడ్‌లైన్స్, క్రాష్ డేటాబేస్, సింగిల్ అక్సిడెంట్ రిపోర్టింగ్ నంబర్ ప్రోత్సాహం.

తెలంగాణలో ప్రజా రవాణా, ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు, రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయి. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ, మరణాలు కొంత తగ్గాయి. ప్రభుత్వం భద్రతా చర్యలు తీసుకుంటోంది. రోడ్డు ప్రమాదాల గణాంకాలు2025లో తెలంగాణలో 7,333 రోడ్డు ప్రమాదాలు జరిగి, 2,702 మంది మరణించారు. 2024తో పోల్చితే ప్రమాదాలు 5-20% పెరిగాయి, ముఖ్యంగా హైవేలు, నగర శివార్లలో.

అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ (95%), డ్రంక్ డ్రైవ్ కారణాలు. రోజుకు సగటున 74 ప్రమాదాలు, 20 మరణాలు జరుగుతున్నాయి. ప్రజా రవాణా ప్రమాదాలుఆర్టీసీ బస్సుల్లో 2025లో 379 ప్రమాదాలు, 148 ఘోరాలు, 175 మరణాలు నమోదయ్యాయి. ఇటీవల ఆదిలాబాద్‌లో బస్సు వాగులో పడి 30 మందికి గాయాలు, చేవెళ్లలో టిప్పర్‌తో ఢీకొని 19 మరణాలు జరిగాయి.

నల్గొండ, జనగామలో కూడా బస్సు ప్రమాదాలు జరిగాయి. ప్రభుత్వ చర్యలుప్రభుత్వం రోడ్ సేఫ్టీ యాక్షన్ ప్లాన్‌లో 33 డిస్ట్రిక్ట్ టీములు, 3 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసింది.



లోడ్ లిమిట్లు, అన్‌ఫిట్ వాహనాలపై కఠిన చర్యలు, బస్సుల్లో ఫైర్ సిస్టమ్స్, GPS, డ్రైవర్ శిక్షణ అమలు.

ఆర్టీసీలో 2,800 ఎలక్ట్రిక్ బస్సులు, రెట్రోఫిట్‌మెంట్ ప్రారంభం. హెల్మెట్, సీట్ బెల్ట్ అవగాహన పెంచారు.. S.అమృత్ (సీనియర్ జర్నలిస్ట్)

సెల్ నంబర్9849973404

# బాల్క సుమన్‌ను పరామర్శించిన కేటీఆర్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని, ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయించిందని కేటీఆర్ ఆరోపించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయని, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశాయని కేటీఆర్ విమర్శించారు.

# మావోయిస్టుల పోరాటం ముగిసినట్టే



అమృత్ తెలంగాణ: సీపీఐ(మావోయిస్టు)కు చెందిన నలుగురు అగ్రనేతల లొంగుబాటుతో ఆ పార్టీ సాయుధ పోరాటం ఇక ముగిసినట్టేనని రాష్ట్ర డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్ ఎలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్నలు తమ ఎదుట లొంగిపోయినట్టు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్(ఐసీసీ)లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ఒకేసారి నలుగురు అగ్రనా యకులు లొంగిపోవడం, అందులో పార్టీ ప్రధాన కార్యదర్శిగా చెప్పబడుతున్న దేవ్‌జీ ఉండటం రాష్ట్ర పోలీసులు జరిపిన కృషికి నైతిక విజయమని గర్వంగా తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని చేసిన విజ్ఞప్తి మేరకే వీరు లొంగుబాటులో నడిచారని ఆయన చెప్పారు. దాదాపు 40 ఏండ్లకు పైగా మావోయిస్టు ఉద్యమంలో అజ్ఞాతంలో గడిపిన వీరి కోసం కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలు కొన్నేండ్లుగా గాలింపు చర్యలు సాగించాయనీ, చివరికి ఈ లొంగు బాటుతో మావోయిస్టు ఉద్యమానికి దాదా పుగా తెరపడినట్టేనని డీజీపీ తెలిపారు. వీరిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిలపై రూ.25 లక్షల చొప్పున రివార్డు ఉండగా, మిగతా ఇద్దరిపై రూ.20 లక్షల చొప్పున పారితోషకం ఉందని చెప్పారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రివార్డును కలిపితే వీరిలో ఒక్కొక్కరికి రూ.90 లక్షల చెక్కులను ఈ కార్యక్రమంలో అందజేస్తున్నామని డీజీపీ స్పష్టం చేశారు. అనారోగ్యం, సాయుధ బలగాల వ్యూహాత్మక ఒత్తిడి, నాయకుల మధ్య అంతర్గత విభేదాలు, జరుగుతున్న ఎన్ కౌంటర్‌లు... వెరసి ఈ నాయకుల లొంగు బాటుకు దారి తీశాయని వివరించారు.

# కేరళ పేరు కేరళంగా మార్పు

న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: 2024 జూన్ 24న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ ప్రతిపాదించిన తీర్మానానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని కేంద్రమంత్రి అశ్వనీవైష్ణవ్ తెలిపారు. రాజ్యాంగంలోని మూడో అధికరణ ప్రకారం ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చిన అన్ని భాషల్లో 'కేరళం'గా సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు స్పష్టం చేశారు. 'పూర్వం నుంచే మలయాళంలో 'కేరళం' అని పిలుస్తారని, స్వాతంత్ర పోరాట సమయం నుంచి మలయాళం మాట్లాడే వర్గాల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా ఉద్భవించిందని, 'రాష్ట్రం అసలు పేరు కేరళం. కానీ బ్రిటిషర్లు తమ సౌకర్యం కోసం కేరళగా మార్చారని, తిరిగి పేరు మార్పును కోరుతున్నట్టు వచ్చిన ప్రతిపాదనను ఆ రాష్ట్ర సంస్కృతికి అనుగుణంగా సరిదిద్దుతున్నాం' అని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదానికి పంపుతామని, అసెంబ్లీ ఆమోదం అనంతరం బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని చెప్పారు. కేరళ రాష్ట్ర శాసనసభ అభిప్రాయాలను స్వీకరించిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని, ఈ పేరు మార్పు బిల్లు-2026ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి సిఫారసు చేస్తారని వివరించారు. మలయాళీ రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా నిర్ణయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది.

పవర్‌గ్రిడ్‌కు ఈక్విటీ పెట్టుబడి పరిమితి పెంపు


మహారత్న సీపీఎస్ఈలకు అధికారాల అప్పగింతపై ఉన్న మార్గదర్శకాల నుంచి పవర్ గ్రిడ్‌కు ఈక్విటీ పెట్టుబడి పరిమితిని




రూ.5000 కోట్ల నుంచి రూ.7500 కోట్లకు పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షల నిర్వహణ: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రేపటి (బుధవారం) నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన రూట్లలో ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ఏఎన్ఎంలతో కూడిన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోరని స్పష్టం చేశారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ప్రశ్నపత్రాల తరలింపులో పోలీసు ఎస్కార్ట్ తప్పనిసరి అని పేర్కొన్నారు. పరీక్ష ముగిసిన అనంతరం జవాబు పత్రాలను కట్టుదిట్టమైన భద్రత మధ్య పోస్టల్ విభాగానికి చేరవేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, వివిధ మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆదిలాబాద్ ప్రగతిపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష



మంత్రి దామోదర్ నరసింహతో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అధ్యక్షతన రిమ్స్ అభివృద్ధిపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో రిమ్స్ మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ప్రస్తుత ప్రగతిపై సమగ్ర నివేదికను రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాథోడ్ జైసింగ్ సమర్పించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య సేవల స్థితిగతులు, సిబ్బంది భర్తీ, పరికరాల వినియోగం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీక్షలో ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చోంగ్తు, వైద్య విద్య సంచాలకులు (ఐవీజు) డాక్టర్ నరేంద్ర కుమార్ పాల్గొని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. రిమ్స్ అభివృద్ధి పనుల సమర్థ పర్యవేక్షణ కోసం డాక్టర్ విమల థామస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరి రావులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు నాణ్యమైన, ప్రత్యేక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# "అరైవ్ అలైవ్ 2.0" కార్యక్రమంతో రోడ్డు భద్రతపై మహిళలకు అవగాహన

## రోడ్డు ప్రమాదాలు అవగాహనతోనే నివారణ సాధ్యం -- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## హెల్మెట్ ధరించాలి, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆలోచన మేరకు చేపట్టిన "అరైవ్ అలైవ్ 2.0" కార్యక్రమం భాగంగా మంగళవారం సాయంత్రం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అంగన్వాడీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దాదాపు 250 మంది మహిళలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణాల్లో మహిళలు గృహలక్ష్ములుగా కుటుంబ భద్రతలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. తమ కుటుంబ సభ్యులు హెల్మెట్ ధరించకుండా వాహనం నడపకుండా చూసుకోవాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించేలా ప్రోత్సహించాలని సూచించారు. మహిళలు సంకల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, వాహనం నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రణలో ఉంచుకోవాలని, హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ సైడ్ ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మహిళలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని పోలీస్ యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ప్రాణరక్షణలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చావర అకాడమీ పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన ద్వారా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను ఆకట్టుకునే విధంగా




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

తెలియజేశారు. అదనపు ఎస్పీ (పరిపాలన) పి. మౌనిక ఐపీఎస్, మెప్మా పీడీ సివిఎన్ రాజు, అదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు కె. నాగరాజు, కర్రె స్వామి, ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. శ్యామల దేవి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో గ్రామ పాలన అధికారులు (జిపిఓలు) కీలక పాత్ర పోషిస్తున్నారని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. శ్యామల దేవి తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిపిఓ, ఆర్ఐ యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిస్ట్రిక్ట్ మేనేజర్ రవి బండి, టెక్నికల్ మేనేజర్ విలాస్ వర్మలతో కలిసి గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో వి.ఆర్.ఓలు, వి.ఆర్.ఏలుగా సేవలందించిన వారిని గ్రామ పాలన అధికారులుగా నియమించి గ్రామ స్థాయిలో జరిగే అంశాలను ప్రభుత్వానికి అందజేస్తూ ప్రజా సంక్షేమ చర్యలు చేపట్టేలా వ్యవస్థను బలోపేతం చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో



ఆదాయం, నివాసం తదితర ధ్రువపత్రాలను జిపిఓల ద్వారా జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మీసేవ ద్వారా అందిన దరఖాస్తులను యాప్ ద్వారా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించవచ్చని, దీంతో సమయం ఆదా అవడంతో పాటు పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే ప్రధాన ధ్యేయంగా అధికారులు పనిచేయాలని సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, గత అనుభవం దృష్ట్యా గ్రామ పాలన అధికారులకు రికార్డులపై అవగాహన ఉన్నందున సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. విధులు, అధికారాలపై స్పష్టమైన అవగాహనతో పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ఆదిలాబాద్ విమానాశ్రయ పనులు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో విమానాశ్రయ ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, పట్టణ విస్తీర్ణంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ విమానాశ్రయం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌పై ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లతో కలిసి ఆయన సంబంధిత శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధానంగా రన్ వే విస్తరణకు సంబంధించి రహదారుల మళ్లింపు, విద్యుత్ లైన్ల తరలింపు వంటి అంశాలపై ఆర్అండ్‌బీ, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూసేకరణలో భాగంగా ప్రభావితమయ్యే వ్యవసాయ భూములకు సంబంధించి పూర్తి స్థాయి అంచనాలతో కూడిన నివేదికలను తక్షణమే సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రాజెక్టు ఆలస్యం కాకుండా ప్రతి అడుగులోనూ పారదర్శకత పాటించాలని అధికారులను కోరారు.

ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విమానాశ్రయ పనుల్లో నెలకొన్న సాంకేతిక అడ్డంకులను తొలగించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, నిధుల విషయంలో తాము నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సరిహద్దు జిల్లా అయిన ఆదిలాబాద్‌కు ఈ విమానాశ్రయం ఒక వరంలా మారుతుందని అన్నారు.

ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, విమానాశ్రయం రాకతో ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా అద్భుతమైన వృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, కొత్త పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుందని, దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి మార్గాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2025-26: ఖోఖో ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారుల ఘనవిజయం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సీఎం కప్ 2025-26 ఖోఖో లో జిల్లా క్రీడాకారుల ఘనవిజయం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'సీఎం కప్ 2025-26' రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన పతకాలు సాధించిన విజేతలను ఎంపీ గోడం నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ లతో కలిసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'సీఎం కప్ 2025-26' రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా ఖోఖో జట్టు క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వివిధ విభాగాల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించి జిల్లా గర్వించేలా చేశారు. ఈ పోటీల్లో జిల్లా నుండి మొత్తం ఆరుగురు క్రీడాకారులు బంగారు పతకాలు సాధించారు. వారిలో నాగిని ప్రియ (44 కేజీలు), సహస్ర (48 కేజీలు), అలేఖ్య (57 కేజీలు), లోకేష్ (55 కేజీలు), తరుణ్ (60 కేజీలు), హర్షవర్ధన్ (66 కేజీలు) ఉన్నారు. అలాగే మనోజ్ (40 కేజీలు), మధు (o66 కేజీలు) వెండి పతకాలు సాధించగా,అక్షిత(63 కేజీలు) కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, కోచ్‌లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం.. నేలకొరిగిన పంటలు

రాయపోల్ : అమృత్ తెలంగాణ:గాలివాన బీభత్సవంతో నేలకొరిగిన మొక్కజొన్న కొద్దిదరుడు పంటలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రాయపోల్ మండలంలో సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా వీచిన ఈదురుగాలులతో కూడిన వర్షం రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. గంటపాటు విరుచుకుపడిన గాలివాన బీభత్సంతో వందల ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న, పొద్దుతిరుగు పంటలు నేలకొరిగిపోయాయి. కోత దశకు చేరుకున్న పంటలు కళ్లముందే కూలిపోవడంతో రైతులు ఆవేదనలో మునిగిపోయారు.

ముఖ్యంగా పొద్దుతిరుగు పంట పూర్తిగా నేలకూలిపోవడంతో దిగుబడి తీవ్రంగా తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న కంకులు నేలమట్టమవడంతో పంట నాణ్యత దెబ్బతింటుందని చెబుతున్నారు. అప్పులు చేసి ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసిన పంటలు ఇలా నష్టపోవడం తమకు పెద్ద దెబ్బ అని రైతులు వాపోతున్నారు.

గాలివాన ప్రభావంతో పలు గ్రామాల్లో చెట్లు విరిగిపడగా, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రేకుల ఇళ్లు, గుడిసెలు గాలికి ఎగిరిపోవడంతో కొన్ని కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. గ్రామాల్లో ఎక్కడ చూసినా నేలకొరిగిన పంటలే కనిపిస్తున్నాయి.

ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ప్రకృతి వైపరీత్యం మరింత భారంగా మారిందని వారు అంటున్నారు. బ్యాంకు రుణాలు, వ్యక్తిగత అప్పులతో సాగుచేసిన పంటలు దెబ్బతినడంతో తిరిగి నిలబడటానికి ప్రభుత్వ సహాయం అవసరమని పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతుకు సహాయం చేస్తే బాగుండేదని ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం ఆలస్యం అవడంతో రైతులకు పెట్టుబడి సహాయం కూడా అందడం లేదు. ప్రభుత్వం సమయానికి రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం చేస్తే ఇలాంటి సందర్భాలలో రైతులకు ఎంతో మేలు కలుగుతుంది.

# కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కుభీర్ :అమృత్ తెలంగాణ: పేదింటి అడపడుచులకు కొండంతగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకమని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కుభీర్ లోని రైతు వేదికలో 162మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్క ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ముథోల్ నియోజక వర్గంలోనే అత్యధికంగా కుభీర్, తనూర్ మండలాల్లో కల్యాణ లక్ష్మి చెక్క్ లను పంపిణి చేయడం జరిగిందన్నారు. కుభీర్ లో 162మందికి కోటి 62 లక్షలకు పైగా చెక్కలను లబ్దిదారులకు పంపిణి చేశారు. అదే విదంగా మండలంలోని కుభీర్, ఫార్ది కే నుంచి సెరపెల్లి వరకు రోడ్లు కు నిధులు మంజూరు కావడం జరిగింది



వాటి పనులకు త్వరలోనే టెండార్లను పిల్పించెందుకు కృషి చేస్తామని అన్నారు. కుభీర్ లోని వివేకానంద విగ్రగాం నుంచి వెటర్నరీ అస్పత్రి వరకు రోడ్డు పూర్తిగా చెడి పోవడంతో వాహన దారులు ఎన్నో ఇబ్బందులు ఎదురుకోవడం జరుగుతుందని కుభీర్ సర్పంచ్ సాయినాథ్ ఎమ్మెల్యే కు తెలపడం జరిగింది. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం లో ఐ టి డి ఏ లో రూ.70 లక్షలతో నిధులు మంజూరు చేసిన ఇప్పటి వరకు టెండర్లు ముందుకు రాకపోవడంతో మళ్ళీ కొత్త ప్రపోసల్స్ తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు.

# అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న

## వర్షం తో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## నష్టపోయిన పంటను పరిశీలించిన ఎమ్మెల్యే పటేల్



అకాల వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న



అకాల వర్షానికి నేలకొరిగిన పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ ఫిబ్రవరి 24 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గంలో నిన్న ఈదురు గాలులతో వర్షం వడగల్లు కురవడంతో నియోజకవర్గంలో మొక్కజొన్నఇతర పంటలు వేసిన రైతాంగానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తక్షణమే అదు కోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, డిమాండ్ చేశారు. తానూర్ మండలం లోని ఎల్వత్ లో నష్టపోయిన మొక్కజొన్న, జొన్న పంటలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని, మొక్కజొన్న, జొన్న, శనగ రైతులు అపారంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. మొక్కజొన్న ఎకరానికి 30 నుంచి 40 క్వింటాల్ల దిగుబడి వస్తే, ఈ వర్షంతో ఎకరానికి ఐదు కుంటలు మాత్రమే వచ్చే పరిస్థితి ఉందని తక్షణమే అధికారులు స్పందించి సర్వే చేపట్టాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, రైతుల పక్షాన పోరాడుతానన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో పంట నష్టాన్ని వివరిస్తామన్నారు. ఎకరానికి 50వేల రూపాయల వరకు నష్టపోయారని ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

# చించోలి-బి మహిళా ప్రాంగణంలో ఉద్యం నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహణ




ఉద్యం నమోదు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 24 అమృత్ తెలంగాణ మంగళవారం సారంగాపూర్ మండలం చించోలి. బి గ్రామం మహిళా ప్రాంగణంలో ఉద్యం నమోదు అవగాహన కార్యక్రమం కింద, ఆర్ఏఎంప్ (RAMP) పథకం ద్వారా ఎంఎస్ఎంఈ -- ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెంటర్ (EDC) ఆధ్వర్యంలో చించోలి-బి గ్రామంలోని మహిళా ప్రాంగణంలో ఉద్యం నమోదు (Udyam Registration) పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహా రెడ్డి, ఎల్డీఎం రామ్ గోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆశావహ వ్యాపారవేత్తల కోసం నిర్వహించబడింది. ఇందులో ఉద్యం నమోదు ద్వారా లభించే ప్రయోజనాలు మరియు ప్రాధాన్యత గురించి అధికారులు వివరించారు. ముఖ్యంగా సులభంగా బ్యాంకు రుణాలు పొందడం, విద్యుత్, పన్నులపై సబ్సిడీలు, ప్రభుత్వ సబ్సిడీలు, వివిధ పథకాల ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు జిల్లా పరిశ్రమల కేంద్రం (DIC) వివిధ ప్రభుత్వ పథకాలైన పీఎంఈజీపీ (PMEGP), పీఎంఎంవై (PMMY), పీఎం విశ్వకర్మ (PM Vishwakarma), టీ-ప్రైడ్ (T-PRIDE), డీఈఈటీ (DEET) పథకాల గురించి వివరించి, వాటి ద్వారా వ్యాపారవేత్తలకు లభించే ప్రయోజనాలను తెలియజేశారు. బ్యాంకు రుణాల ప్రక్రియపై వివరించి, వ్యాపారవేత్తలు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం ఎలా పొందాలో మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో TSWCDC జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, సౌమ్య, శ్రీ రమేష్ (EGMM) వనరుల వ్యక్తిగా పాల్గొని, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి ప్రధాన కార్యక్రమాలపై సమాచారం అందించారు.

# అదిలాబాద్ మాల సంఘం ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ ని కలిసిన మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ఆదిలాబాద్ పట్టణానికి వచ్చిన సందర్భంగా మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు కేటిఆర్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రం లో ఈ క్రింది డిమాండ్స్ పొందుపర్చడం జరిగింది. 1) మాలలకు,మాల ఉప కులాలకు వర్గీకరణలో ఉన్న 5% నికి బదులు మా జనాభా ప్రకారం 7% చేయాలి. 2) వర్గీకరణ లో రోస్టర్ పాయింట్లలో 20 లోపు 2 పాయింట్లు చేర్చాలి. 3) నూతన జనాభా లెక్కలు జరిగిన తర్వాత నే ఎాజ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయాలి. అప్పటి వరకు పాత చట్టం ప్రకారం నోటిఫికేషన్ లు విడుదల చేయాలి, నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం 4) జనాభా లో 5% లేని జుబొ వారికి 10% రిజిస్ట్రేషన్ అమలు చేయడం చాలా అన్యాయం.కావున వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ విషయాలను అసెంబ్లీలో ప్రస్తావించాలని పేర్కొనడం జరిగింది. వినతిపత్రం సమర్పించడంలో పాల్గొన్న వారు జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ , అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న సీనియర్ నాయకులు సింగరి అశోక్ ముల్కల రాజేశ్వర్ ,మేదరి స్వామి ,ముచ్చ రఘు , మాజీ అధ్యక్షులు మెట్టు ప్రహ్లాద్ ఏర సుధీర్ మహార్ సంఘం నాయకులు భీంరావు తదితరులు పాల్గొన్నారు



మాజీ మంత్రి కేటీఆర్ కు వినతి పత్రం ఇస్తున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు మాల సంఘం నాయకులు దృశ్యం

# విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఎంపీడీఓ



కుభీర్ : అమృత్ తెలంగాణ:మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శి లు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వాహస్తే కఠిన చర్యలు తప్పావని మండల పరిషత్ అధికారి గంగాసాగర్ రెడ్డి అన్నారు. మంగళవారం కుభీర్ మండలంలోని బెల్గం తండా గ్రామ పంచాయతీ నీ పరిశీలించగా గ్రామ పంచాయతి లో ప్రతి రోజు మురికి కాలువలు సీసీ రోడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడలని తెలిపారు. అదేవిదంగా నర్సరీ లో మొక్కలను ప్రతి రోజు నీళ్లు పట్టేలా వాటిని కాపాడేలా చూడలన్నారు. దింతో పాటు గ్రామ పంచాయతి కి సంబదించిన పలు రికార్డులను పరిశీలించి అక్కడి నుంచి గ్రామమలో జరుగుతున్నా ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. గ్రామమలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ప్రతి కూలికి 100రోజులు పని కల్పించి వారి పనికి తగ్గట్టుగా కూలీలను వారం వారం అందేలా చూడలన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ గోకుల్, వసంత్ పంచాయతీ కార్యదర్శి ముజహిద్ ఖాన్ సిబ్బంది కూలీలు తదితరులు ఉన్నారు.

# మొక్కజొన్న పంటలో అడవి పందుల విధ్వంసం





అడవి పందులు ధ్వంసం చేసిన పంటలను పరిశీలిస్తున్న అట విశాఖ వ్యవసాయ శాఖ అధికారులు

నిర్మల్ జిల్లా బామ్ని (బి ) ఫిబ్రవరి 24 అమృత్ తెలంగాణ బామ్నీ గ్రామంలో అడవి పందుల విధ్వంసం చేతికి వచ్చిన పంటలను ధ్వంసం చేస్తూ ఉంటే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మంగళవారం అడవి పందులు ధ్వంసం చేసిన మొక్కజొన్న పంటను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఫైజల్ హైమద్, వ్యవసాయ విస్తారనాధికారి రమ్య, పంటను పరిశీలించడం జరిగింది రైతులకు నష్టపరిహారం అందించాలని గ్రామ సర్పంచ్ గ్రామస్తులు కోరుతున్నారు

# మా కుల వృత్తులకు అన్యాయం చేయొద్దు..

## కులవృత్తులను వేరుచేసి సంస్కృతిని మార్చొద్దు.వడ్డెరలు





మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 24, మల్లాపూర్ మండలం వడ్డెర కులానికి చెందిన యువకులు తమ కులానికి అన్యాయం చెయ్యోద్దంటూ మల్లాపూర్ ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకెళితే గత 70 ఏళ్లుగా తమ కులవృత్తి అయినా రాళ్ళు కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నామని అయితే ఇప్పుడు ప్రభుత్వం ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ ద్వారా మాకు చెందాల్సిన పనిముట్లైన టూల్స్,జనరేటర్, స్కూటీలు తుర్క కాశ ముస్లిం వర్గాలకు సబ్సిడీ అందచేస్తుందని దీనివలన వడ్డెర కులానికి చెందినవారు తీవ్రంగా నష్ట పోతున్నారని ఈ స్కీమ్ లో మాకు కూడా భాగస్వామ్యం కల్పించి మమ్మల్ని ఆదుకోగలరని వినతి పత్రంలో పేర్కొన్నారు. కులవృత్తులు అనేవి కేవలం ఉపాది మాత్రమే కావని సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచేవని , తరతరాలుగా ఒకరు చేయాల్సిన పనిని పనిముట్లను ఇంకొక వర్గానికి కేటాయించడమంటే వారి పొట్టకొట్టడమే కాదని సంస్కృతులను నాశనం చేయడమేనని పేర్కొన్నారు .ఎన్నికల మ్యానిఫెస్టోలో తమకు ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ,ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపిడిఓను కోరారు.

# మల్లాపూర్ మండలం లో భారీ వర్షం

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులు.

## ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.



మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 24, జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి ఈదురు గాలులతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన కురిసిన అకాల భారీవర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈదురు గాలులకు మామిడి పూత , కాయలు రాలి పోవడంతో రైతుల బాధపడుతున్నారు.పలు గ్రామాల్లో చేతికందివచ్చిన ఎర్రమిర్చి పంటలతోపాటు,ఉడకబెట్టి కల్లాల్లో ఎండబెట్టిన పసుపు పంట సైతం కురిసిన వర్షానికి నీరునిలిచి చెడిపోయి చాలా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సరైన సమయంలో సరైన తగినంత ఎరువులు ఇవ్వకపోవడంతో అంతంత మాత్రమైనా పండి చేతికందిన పంటలు అకాల వర్షాలకు నష్టపోవడంతో ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆదిలాబాగ్ జిల్లా మీడియా కన్వీనర్ గా అలుగొంటి శ్రీనివాస్ నియామకం



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆదిలాబాగ్ జిల్లా మీడియా కన్వీనర్ గా అలుగొంటి శ్రీనివాస్ నియామకం . ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపైన ఉన్న నమ్మకంతో జిల్లా మీడియా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర కమిటీ, నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల రవీందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని మరియు సహా చట్టం పరంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని, అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిషేధం చట్టం అమలు

భువనగిరి : అమృత్ తెలంగాణ:మహిళల పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు నిషేధం, పరిష్కారం చట్టం-2013 పోష్ యాక్ట్ అమలు కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయ, సంస్థ, విద్యా సంస్థ , పరిశ్రమ, ఇతర సంస్థల్లో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయడం తప్పనిసరి. జిల్లాస్థాయిలో లోకల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయబడింది. 10 మందికి తక్కువ సిబ్బంది ఉన్న సంస్థలో లేదా ఇంటర్నల్ కమిటీ లేని సంస్థలలో మహిళలు జిల్లా లోకల్ కంప్లైంట్స్ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చునారు. మహిళలు తమ ఫిర్యాదులను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం షీ బాక్స్ పోర్టల్ ( https://shebox.wcd.gov.in) ను అందుబాటులో ఉంచింది. అలాగే జిల్లాలోని అన్ని ప్రైవేట్ సంస్థలు తమ సంస్థలో ఏర్పాటు చేసిన ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ వివరాలను తప్పనిసరిగా షి బాక్స్ పోర్టల్ లో తమ్ముడు చేసి అప్డేట్ చేయవలెను. ఈ చట్టం అమలుకు సంబంధించి మండల, మున్సిపల్ స్థాయిలో నోడల్ అధికారులు నియమించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు పోష్ యాక్ట్ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఎర్రోళ్ల లింబాద్రిది హత్యగా నిర్ధారించిన పోలీసులు. నిందితులను రిమాండుకు తరలింపు.



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 24: మండలం లోని ఎర్దశీడి గ్రామ శివారులో తేదీ 20.02.2026 రోజున మొగిలిపేట గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లింబాద్రి S/O గంగారం 51 సంవత్సరాలు కులం గుండ్ల అనునతడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లుగా ఎర్దండి గ్రామపంచాయతీ సెక్రెటరీ మనోజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ ,మెట్పల్లి సిఐ వి అనిల్ కుమార్ కేసు దర్యాప్తులో భాగంగా అట్టి మృతిని మర్డర్ గా నిర్ధారించి తేదీ 23.2.2026 రోజున నిందితులు అయిన ఏర్దండి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లక్ష్మి, ఎర్రోళ్ల లితిప్, కల్లెడ నరేందర్, బోదాసు సంతోష్, కల్లెడ వర్షిత్, కల్లెడ సంపత్ అను వారిని ఎర్దండి గ్రామంలో పట్టుకొని అదుపులోకి తీసుకోనీ వారిని రిమాండ్కు తరలించనైనది. నిందితుల వద్ద నుండి రెండు ఇనుప స్టేజ్ పైపులు మూడు బండ్లు ఆరు మొబైల్ ఫోన్లను సీజ్ చేయనైనది అని ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ తెలిపారు.

# మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం

**సర్వేంద్రియానాం నయనం ప్రధానం**
**రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి - క్షేమంగా ఇంటికి తిరిగి రండి**
**250 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు.**
**పాల్గొన్న వివిధ రాష్ట్రాల జిల్లాల లారీ డ్రైవర్లు మరియు నేరడిగొండ, ఇచ్చోడా, గుడిహత్నూర్ ఆటో, టాక్సీ డ్రైవర్ .**
**నిష్ణాతులైన వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ.**
**40 డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాల అందజేత.**
**"అరైవ్ అలైవ్ 2.0" లో భాగంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను అరికట్టవచ్చు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**






అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి డి శివధర్ రెడ్డి గారిచే ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్ 2.0" కార్యక్రమం సందర్భంగా ఈరోజు ఉదయం గుడిహత్నూర్ మండలంలోని మన్నూరు గ్రామం నందు గల "ఎస్ కన్వెన్షన్" హాల్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం అని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. డ్రైవర్లకు ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన లారీ డ్రైవర్లు, మరియు జిల్లాలోని నేరేడిగొండ,గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాలకు చెందిన 250 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ ఆదిలాబాద్ లోని నిష్ణాతుడైన వైద్యులు డాక్టర్ కృష్ణ ప్రసాద్ చే వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద 40 మంది డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇచ్చారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉ ండాలని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో నడుపుతున్న వాహనాలపై, ఆటోల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఆటోలు, వాహనాల ద్వారా నేరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు సిహెచ్ రమేష్, బండారి రాజు, ఎస్ఐ లు ఇమ్రాన్, శ్రీకాంత్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై జీపీఓలకు కొత్తగా మొబైల్ యాప్స్

భువనగిరి : అమృత్ తెలంగాణ: పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్ తీసుకువచ్చిందని యాదాద్రి భువనగిరి జిల్లా అదన కలెక్టర్ భాస్కరరావు అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా పౌరసేవల దరఖాస్తుల విచారణ కాగిత రహితం(పెపర్ లెస్)గా చేపట్టనుందన్నారు. ఆయా దరఖాస్తుల వివరాలపై రెవెన్యూ సిబ్బంది విచారణతోపాటు ఇచ్చే నివేదిక ప్రక్రియ మొత్తం ఇక ఆన్లైన్లో కొనసాగనున్నదని తెలిపారు. ఇందు కోసం గ్రామ పాలనాధికారులకు (జీపీఓ) కొత్తగా మొబైల్ యాప్లను ప్రభుత్వం అందు బాటులోకి తీసుకొచ్చిందని వివరించారు. గత కొంత కాలంగా యాదాద్రి భువనగిరి జిల్లా (5) గ్రామాల్లో జీపీఓల ద్వారా పైలట్ దరఖాస్తులపై మొబైల్ యాప్ పనితీరును రెవెన్యూ అధికారులు పరిశీలించారు. తద్వారా ఈ యాప్ ఆచరణలో సాంకేతికం గా తలెత్తుతున్న అంశాలను అధికారులు ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తూ అందుకనుణంగా మార్పులు, చేర్పులు చేశారు. ప్రస్తుతం పైలట్ దశలో ఉన్న మొబైల్ యాప్లో సాంకేతిక అడ్డంకులన్నీ అధిగమించి పూర్తి స్థాయి అప్లికేషను నేటి నుండి (జీపీఓ) లకి అందుబాటులో వచ్చింది, దీనిపై (జీపీఓ) లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ భువనగిరి ఆర్డీవో కృష్ణ రెడ్డి, జగన్ మోహన్ ప్రసాద్, పరిపాలనాధికారి (మీసేవ) కల్లెక్టరేట్, సాయి కుమార్, ఇ-జిల్లా మేనేజర్, అన్ని మండలాల తహసిల్దార్లు , రెవిన్యూ ఇన్స్పెక్టర్, జీపీఓలు పాల్గొన్నారు.

# ఎద అందాలతో రామ్ చరణ్ హీరోయిన్ రచ్చ




బాలీవుడ్ నటి ఈషా గుప్తా గ్లామర్ సెన్సేషన్ గా మారిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ అండ్ బోల్డ్ అందాలను వడ్డిస్తూ క్రేజ్ సంపాదించుకుంది. నటిగానే కాకుండా స్పెషల్ సాంగ్స్ కూ కేరాఫ్ అడ్రస్ గా మారింది ఈ ముద్దుగుమ్మ రామ్ చరణ్ తేజ్ నటించిన వినయ విధేయ రామ చిత్రంలో స్పెషల్ అపియరెన్స్ తో ఈ భామ తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఈ స్పెషల్ సాంగ్ లో ఈషా అందాల బోరతకు కుర్రకారు ఫిదా అయ్యారు. నిజం చెప్పాలంటే ఈ హాట్ పాప గ్లామర్ షో చూస్తే తట్టుకోవడం కష్టమే. అందాలను విందు చేయడంలో ఈషా స్టైలే వేరు. న్యూడ్ గా కనపడటం ఈషాకు కొత్తేమీ కాదు. టూ పీస్..బికినీ.. అర్ధనగ్న- నగ్న పోజులు అంటూ ఎప్పటికప్పుడూ హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే తాజాగా ఈ భామ తన కొత్త గ్లామర్ పిక్స్ ను అభిమానులతో పంచుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలర్ ఫొటోస్ ను షేర్ చేసింది. ఇందులో ఈషా బ్లాక్ డ్రెస్ లో కనువిందు చేసింది. క్లీవేజ్ షో ట్రీట్ ఇచ్చింది. ఉప్పొంగే ఎద అందాలను చూపిస్తూ యూత్ కు ఈ చలికాలంలో వేడి పుట్టించింది. వారి హృదయాలను పిండేసింది. ఇక ఈ ఫొటోస్ కు స్టార్ డస్ట్ నైట్స్ అంటూ క్యాప్షన్ జొడించింది. ఇంకా ఆ నడుము సొగసు చూపిస్తున్న విధానం మైండ్ బ్లోయింగ్. అలా తన క్లీవేజ్ అందాలతో కుర్రకారుని మరోసారి కట్టిపడేసింది. ఇక ఇది చూసిన నెటిజన్స్ ఆగుతారా... ఆమె కామెంట్ బాక్స్ లో ఫైర్ గుర్తులతో నింపేశారు. కొంత మంది హార్ట్ ల వర్షం కురిపించారు. ఇక మరికొంత మంది సూపర్ గా సెక్సీగా ఉన్నారు అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ కెరియర్ విషయానికొస్తే.. మోడల్ గా స్టార్ట్ చేసి ప్రస్తుతం బాలీవుడ్ హీరోయిన్ గా కెరీర్లో రాణించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే ప్రస్తుతం సరైన సినిమాలు లేక ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తోందిగానీ.. గతంలో వరుస హిందీ చిత్రాల్లో నటించి కుర్రకారును తనవైపు తిప్పుకుంది. సినిమాలే కాకుండా ఈషా టీవీషోల్లోనూ పాల్గొంటుంది. అలాగే వెబ్ సిరీస్ లలోనూ నటిస్తోంది. 2020 రిజెక్ట్ ఎక్స్ వెబ్ సీరిస్ లోకి అడుగుపెట్టింది.

# వారం గ్యాప్‌లో ఆమె జాతకం తేలిపోనుంది!



టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. టాలీవుడ్‌లో సుధీర్ బాబుతో కలిసి 'ఎస్ఎంఎస్' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రెజీనా కాసాండ్రా. తక్కువ సమయంలోనే తెలుగు, తమిళ్, కన్నడంలో ఎక్కువ సినిమాలు చేసిన ముద్దుగుమ్మగా నిలిచింది. రెజీనా టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచింది. పలువురు టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోలతో సినిమాల్లో నటించింది. కానీ స్టార్ హీరోలతో కలిసి నటించే అవకాశం ఈ అమ్మడికి దక్కలేదు. దాంతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ సొంతం చేసుకోకుండానే టాలీవుడ్‌లో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలు దక్కకున్నా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతుంది. 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్? ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. రెజీనా రెండు మూడు హిందీ సినిమాలు చేసినప్పటికీ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. సౌత్ సినిమాల్లో ఇప్పటికే ఒక స్థాయిలో గుర్తింపు ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్‌లో మరోసారి గుర్తింపు కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెజీనా త్వరలో రెండు హిందీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ నటుడు సన్నీ డియోల్ నటించిన 'జాట్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఆ సినిమాలో రెజీనా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఏప్రిల్ 24న జాట్ సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో రెజీనా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. పాసయినట్లేనా.. జాట్ సినిమాతో పాటు రెజీనా హిందీలో మరో పెద్ద హీరోతో కలిసి నటించింది. సూపర్ హిట్ అయిన కేసరి సినిమా ఫ్రాంచైజీలో రాబోతున్న అక్షయ్ కుమార్ 'కేసరి చాప్టర్ 2' సినిమాలో రెజీనా నటించిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు చిత్ర యూనిట్ సభ్యులు ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. కానీ రెజీనా పాత్రను సస్పెన్స్‌గా ఉంచుతున్నారని తెలుస్తోంది. స్వతంత్ర్య ఉద్యమ సమయంలో జరిగిన జలియన్ వాలాబాగ్ ఊచకోత బాధితుల కోసం పోరాడిన న్యాయవాది, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సి శంకరన్ నాయర్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. సి శంకరన్ నాయర్ భార్య పాత్రలో రెజీనా కనిపించబోతుంది అనే వార్తలు వచ్చాయి. కేసరి 2 సినిమాను ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి.

# 100కోట్ల డిజాస్టర్ తరువాత మరో లక్కీ ఛాన్స్?



సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. సౌత్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్‌కు బాలీవుడ్ ఎంట్రీ పెద్ద నిరాశను మిగిల్చింది. అట్లీ దర్శకత్వం వహించిన తమిళ బ్లాక్‌బస్టర్ 'తెరి' ఆధారంగా తెరకెక్కించిన హిందీ చిత్రం బేబీ జాన్. అయితే ఈ సినిమా ద్వారా ఆమె హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఇందులో ఆమెకు వన్ ఆఫ్ ది లీడ్ పాత్రే అయినా, సినిమా ఫెయిల్యూర్‌తో పాటు ఆమె నటన కూడా విమర్శలు ఎదుర్కొంది. వరుణ్ ధవన్, జాకీ ష్రాఫ్ లాంటి స్టార్‌లతో కూడిన భారీ బడ్జెట్ మూవీ అయినా, కేవలం రూ.39.28 కోట్లే వసూలు చేయడం అందరికి షాక్ ఇచ్చింది. ఇక దాదాపు రూ.160 కోట్ల బడ్జెట్ ఉన్న ఈ చిత్రానికి భయంకరమైన లాస్ కలిగించింది. ముఖ్యంగా కీర్తి సురేష్ పోషించిన డాక్టర్ మీర వర్మ పాత్ర ప్రేక్షకులలో ఎమోషనల్ కనెక్షన్ రాకపోవడం గమనార్హం. ఆమె నటనపై కూడా విమర్శలు వచ్చాయి. మహానటితో మెప్పించిన ఆమె ఈ సినిమాలో మెరుగ్గా కనిపించలేదన్న అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమైంది.




# తమిళ్ పీరియాడిక్ డ్రామాలో మృణాల్ కు క్రేజీ ఆఫర్!



దుల్కర్ సల్మాన్ తో హను రాఘవపూడి తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. 'యుద్ధం తో రాసిన ప్రేమకథ' అనే క్యాప్షన్ తో విడుదలైన ఈ మూవీ సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. ఈ మూవీతో టాలీవుడ్ కు పరిచయమైన బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ సీత పాత్రలో ఒదిగిపోయి నటించిన తీరు ప్రతీ ఒక్కరి హృదయాన్ని స్పృశించింది. దీంతో టాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో మృణాల్ సీతగా మారిపోయింది. ఈ మూవీ తరువాత భారీ క్రేజ్ ని దక్కించుకున్న మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తోంది. సెలెక్టీవ్ గా సినిమాలు చేస్తూ తన ప్రత్యేకతని చాటుకుంటున్న ఈ మరాఠీ సోయగం తాజాగా తమిళంలో తెరకెక్కుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీలో నటించే అవకాశాన్ని దక్కించుకున్నట్టుగా తెలుస్తోంది. టీవీ సీరియల్స్ తో నటిగా కెరీర్ ప్రారంభించిన మృణాల్ హీరోయిన్ గా భిన్నమైన పాత్రల్లో మాత్రమే నటించాలని కోరుకుంటోందట. అందులో భాగంగానే విభిన్నమైన పాత్రలకు కథలకు మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తమిళ హీరో సూర్యతో 'సిరుతై' శివ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో పీరియాడిక్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న మూవీకి మృణాల్ ఠాకూర్ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. స్టూడియో గ్రీన్ యువీ క్రియేషన్స్ బ్యానర్ పై కె.ఇ. జ్ఞానవేల్ రాజా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ మూవీలో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీ దిషా పటాని నటిస్తోంది. అయితే మరో కీలక పాత్రలో మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకున్నారట. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లకు సంబంధంచిన కీలక ఘట్టాల్లో మృణాల్ కీలకంగా కనిపించనుందని తెలుస్తోంది. రీసెంట్ గా దర్శకుడు శివ చెప్పిన స్టోరీ నచ్చడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్ లో మృణాల్ సెట్ లోకి ఎంటర్ కానున్నట్టుగా తెలిసింది. దేవి శ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి వెట్రి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. హీరో సూర్య ఈ మూవీలో విభిన్నమైన గెటప్ లలో కనిపించి అబ్బుర పరచనున్నాడని తెలిసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com